GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

విలేకరులు కావలెను.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో పనిచేయడానికి, జిల్లా, నియోజక వర్గ, మండల ఇంచార్జీలు, విలేకరులు కావలెను.

Regd. No. 100/20

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత

కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి

8500515365, 7382990365, 8919710365

సంపుటి : 6 | సంచిక : 338 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 31-07-2024 | పేజీలు : 3

# దేవభూమిలో... విషాదం









- భారీగా విరిగిపడిన కొండ చరియలు
- 107 మంది సమాధి ..
- శిధిలాల కింద మరో 400 మంది
- వర్షాలతో సహాయ కార్యక్రమాలకు ఆటంకం
- రాష్ట్రపతి, ప్రధాని, రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి

దేవభూమిగా పిలిచే కేరళలో ప్రకృతి కన్నెర్ర చేసింది.. ఎన్నడూ ఊహించని విషాదం చోటు చేసుకుంది. వయనాడ్ జిల్లా మెప్పాడి సమీపంలోని హిల్స్ ప్రాంతాల్లో భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నారు.. కొండ చరియలు విరిగిపడిన ప్రాంతంలో 500 కుటుంబాలు పైగా ఉంటున్నట్లు అధికారులు తెలిపారు. వారంతా శిథిలాల ట్రాప్ లో చిక్కుకున్నారు.. ఇప్పటికే శిథిలాల నుంచి 107 మృతదేహాలను వెలికి తీశారు. ఇప్పటివరకు 116 మందిని కాపాడి ఆసుపత్రికి తరలించినట్లు కేరళ రెవెన్యూ మంత్రి కార్యాలయం తెలిపింది. 80కి పైగా మృతదేహాలను వెలికితీసినట్లు కేరళ చీఫ్ సెక్రటరీ వీ వేణు తెలిపారు.

**టీ మీడియా, జులై 30,వయనాడ్ :**

### కుప్పకూలిన వంతెన

చురల్మల వద్దనున్న ఏకైక వంతెన, ప్రధాన రహదారి ధ్వంసమయ్యాయి. దీంతో 250మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ముండక్కై ఆవలవైపు సహాయక చర్యలు చేపడుతున్నారు. కొండ చరియలు విరిగిపడిన ప్రాంతానికి చేరుకునే మార్గంలో ఉన్న ప్రధానమైన వంతెన కుప్పకూలడంతో అక్కడికి సహాయ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు.. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఆత్యవసర వంతెనను

మిగతా 3లో..

# రైతులకు మేలు జరిగింది.. నా జన్మ ధన్యమైంది..







- ఖాతాల్లో 12,289 కోట్లు జమ
- సంతోషం వ్యక్తం చేసిన సీఎం రేవంత్
- రుణమాఫీ రెండో విడత నిధులు విడుదల
- ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచన
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**టీ మీడియా, జులై 30,హైదరాబాద్ బ్యూరో :**

రాజకీయ ప్రయోజనాలు కంటే రైతు ప్రయోజనాలే ముఖ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ అసెంబ్లీ వద్ద రెండో విడత రుణమాఫీ నిధులను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్ని ఇబ్బందులున్నా రెండో విడత రుణమాఫీ చేశామన్నారు. రుణమాఫీ చేయడంతో తమ జన్మ దన్యమైందన్నారు. ఎంత నష్టం వచ్చినా రైతులు వ్యవసాయం వదలడం లేదని గుర్తు చేశరు. రైతులను ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడటం కోసం రుణమాఫీ దోహదపడుతుందన్నారు.

**రాహుల్ సంకల్పమే**

రైతు రుణమాఫీ రాహుల్ గాంధీ సంకల్పమే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రుణమాఫీ చేశామని చెప్పారు. తమ ప్రభుత్వం చిత్తశుద్ధిని ఎవరూ సంకించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ రైతుల పక్షమే అని నిరూపించిందని చెప్పారు. పంటల బీమా, ఆహార భద్రత పథకాలు అమలు చేసింది కాంగ్రెస్ అని అన్నారు. బ్యాంకులతో వన్‌టైమ్ కాదు ఫుల్‌టైమ్ సెటిల్‌మెంట్ చేశామన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు.

**ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచన : భట్టి**

తమ ప్రభుత్వం ప్రతి నిమిషం ప్రజల కోసమే ఆలోచిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రూ.రెండు లక్షల రుణమాఫీ సాధ్యం కాదన్న నోరులు మూయించి అమలు చేశామని చెప్పారు. తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. ఈ రోజు రూ.లక్షన్నర రుణాలను మాఫీ చేశామని తెలిపారు. రాహుల్ సంకల్పం వల్లే రుణమాఫీ అమలు చేశామన్నారు.

**రూ.12,289 కోట్లు రుణమాఫీ..**

ఈరోజు జరిగిన కార్యక్రమంలో రూ. 12,289 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సుమారు 10.84 లక్షల మంది రైతులకు రూ.లక్షన్నర రుణమాఫీ వర్తించిందన్నారు. ఆగస్టులోగా మూడో విడత రుణమాఫీ అవుతుందని చెప్పారు. జిల్లాల వారీగా రుణమాఫీ వివరాలను ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ కుమార్, రాజనర్సింహ, సీతక్క, శ్రీధర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లాల వారీగా...**

జిల్లాల వారీగా చూస్తే%ౌ% నల్లగొండ జిల్లాలో 51వేల 515 రైతుల ఖాతాల్లో 514 కోట్లు , నాగర్ కర్నూల్ జిల్లాలో 32వేల 406 రైతుల ఖాతాల్లో 312 కోట్లు, సంగారెడ్డి జిల్లాలో 27వేల 249 రైతులకు 286 కోట్లు, సిద్దిపేట జిల్లాలో 27వేల 875 రైతులకు 277 కోట్లు, సూర్యాపేట జిల్లాలో 26వేల 437రైతులకు 250 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. ఖమ్మం జిల్లాలో 33వేల 942రైతులకు 262 కోట్లు, రంగారెడ్డి జిల్లాలో 24వేల ఏడుమంది రైతులకు 229 కోట్లు, మెదక్ జిల్లాలో 22వేల 850మంది రైతులకు 216 కోట్లు, వికారాబాద్ జిల్లాలో 23వేల 912మంది రైతులకు 240 కోట్లు, మహబూబ్‌నగర్ జిల్లాలో 22వేల 253మంది రైతులకు 219 కోట్లు, నిజామాబాద్ జిల్లాలో 23వేల 769మంది రైతులకు 219 కోట్లు, కరీంనగర్ జిల్లాలో 21వేల 785మంది రైతులకు 207 కోట్లు జమ చేసింది. కామారెడ్డి జిల్లాలో 24వేల 816మంది రైతులకు 211 కోట్లు, నిర్మల్ జిల్లాలో 18వేల 728మంది రైతులకు 196 కోట్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 18వేల 127మంది రైతులకు 177 కోట్లు విడుదల చేశారు. జగిత్యాల జిల్లాలో 17వేల 903మంది రైతులకు 169 కోట్లను రుణమాఫీ కింద ప్రభుత్వం జమ చేసింది.



# పార్టీల దృష్టి ఆ వర్గాలపైనే..

### యూపీలో ఊపందుకున్న కుల సమీకరణాలు

మిగతా 3లో..

**టీ మీడియా, జులై 30, ఉత్తర్‌ప్రదేశ్:**

లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కి ఊహించని దెబ్బకొట్టిన ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికార, విపక్ష కూటమి పార్టీలు మరో రెండేళ్లలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి. జరిగిన నష్టాన్ని పూడ్చుకుని మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందాలని కమలనాథులు భావిస్తుంటే.. లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వివిధ సామాజికవర్గాలను ఆకట్టుకుంటూ కలసికట్టుగా కమలదళాన్ని ఓడించాలని విపక్ష కూటమి పార్టీలు సమాజ్‌వాదీ , కాంగ్రెస్భావిస్తున్నాయి.

# శ్రీశైలం ప్రాజెక్టు 5 గేట్లు ఎత్తి వేత



**టీ మీడియా,జులై 30,హైదరాబాద్:**

శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుతోంది. వరద ప్రవాహం పెరగడంతో అధికారులు సోమవారం గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదిలారు. సోమవారం 3 గేట్లను 10 మీటర్ల మేర ఎత్తి.. నీటిని దిగువకు విడుదల చేసిన అధికారులు.తాజాగా మంగళవారం మరో రెండు గేట్లను ఎత్తారు. దీంతో మొత్తం 5 గేట్ల ద్వారా నీరు దిగువన ఉన్న నాగార్జున సాగర్‌వైపు ప్రవహిస్తోంది. శ్రీశైలం జలాశయం స్పిల్ వే ద్వారా 1.35 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఇన్‌ఫ్లో 4.27 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 2.21 లక్షల క్యూసెక్కులుగా ఉంది. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 882.7 అడుగులు ఉంది. గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా.. ప్రస్తు నీటి నిల్వ 202.9 టీఎంసీలుగా నమోదైంది. శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారడంతో పాటు.. గేట్లు ఎత్తడంతో ఆ దృశ్యాన్ని వీక్షించేందుకు పర్యాటకులు తరలివస్తున్నారు. ప్రాజెక్టు గేట్ల నుంచి ఉరకలెత్తుతున్న కృష్ణమ్మను చూసి పులకరించిపో తున్నారు. ఫొటోలు, సెల్ఫీలు దిగుతూ సందడి చేస్తున్నారు.

# నూతన చట్టాలపై అవగాహన సదస్సు

**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో :**

పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ వద్ద గ్రామ ప్రజలతో పెబ్బేర్ పోలీస్ స్టేషన్ ఎస్ ఎస్సై సిహెచ్ హరిప్రసాద్ రెడ్డి మమేకమై అవగాహన సదస్సు ఏర్పర్చి ఈ క్రింది అంశాలపై వివరించినారు. నూతన చట్టాలపై అవగాహన: కొత్త చట్టాల శిక్ష కఠిన తరంగా ఉన్నాయని గొడవలకు పాల్పడకుండా ప్రజలు సామరస్యంగా కలిసి ఉండాలని అనవసరమైన విషయాలపై జోక్యం చేసుకోకుండా నేరాలను అరికట్టాలని తెలియపరిచినారు. బాల్యవివాహాల గురించి వివరిస్తూ: పిల్లలను బాగా చదివించాలని, చదువు వల్ల కలిగే ప్రయోజనాలను తమ తమ ఇండ్లలో వారి తల్లిదండ్రులు పిల్లలకు వివరించాలని తెలియపరిచినారు. తల్లిదండ్రులు బాల్యవివాహాల వైపు మొగ్గుచూపితే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరిస్తూ సంబంధించిన బాల్య వివాహాల చట్టాల గురించి అవగాహన కలిగిస్తూ వివరించినారు.



**రోడ్ సేఫ్టీ వింగ్స్:**

ప్రజలు వాహనాలలో ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని మరియు మోటార్ సైకిల్ పై ప్రయాణించినప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఆటోలలో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ మందిని ఎక్కించుకోరాదని అవగాహన కల్పించినారు. యాక్సిడెంట్ వల్ల కలిగే పరిణామాల వల్ల కుటుంబం రోడ్డున పడుతున్నదని వారి యొక్క స్థితిగతుల గురించి అవగాహన కల్పించినారు. అదేవిధంగా వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్ సంబంధిత డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని తెలిపినారు. రోడ్డు భద్రత నియమావళిని పాటిస్తే ప్రమాదాలను నిరోధించవచ్చు అని తెలియపరిచినారు. సైబర్ క్రైమ్ పై దిశా నిర్దేశం: ప్రస్తుతం సైబర్ నేరగాల మోసాలు పెరిగిపోతున్నాయని వాటికి కారణం మనమేనని నేరాలను మన చేతనే చేయిస్తున్నారని ఎందుకనగా వాట్సాప్ గ్రూప్ లో గానీ, యూట్యూబ్లలో గాని, ఇన్స్టాగ్రామ్ లలో గాని ఉన్న ఫేక్ లింకులను ఉపయోగించినచే డబ్బును కోల్పోవడం జరుగుతుంది. మార్ఫింగ్ ఫోటోలు పెట్టి బ్లాక్ మెయిల్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి మీ వాట్సాప్ గ్రూపు లింకు పెట్టినామని లేదంటే మీకు టెక్స్ట్ మెసేజ్ పెట్టినామని అట్టి లింకును ఓపెన్ చేస్తే మీకు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమాచారం తెలియపరుస్తున్నామని తెలిపి ఓటీపీలను అడిగి తెలుసుకొని ఖాతాలో ఉన్న డబ్బులను దొంగలించడం జరుగుతుంది.

**నకిలీ విత్తనాలపై అవగాహన:**

ఖరీఫ్ సీజన్ లో ప్రభుత్వంచే గుర్తింపు పొంది అనుమతించబడిన షాపులలో మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించినారు.

**సీసీ కెమెరాలు యొక్క ప్రాధాన్యత:**

గతంలో గ్రామాలలో ఎవరో ఒకరు వయస్సు మీరిన పెద్దమనుషులు ఇంటి దగ్గర ఉండేవారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల రీత్యా ప్రజలు వారి వారి ఇండ్లకు తాళాలు వేసి పనులకు వెళ్లడం జరుగుతుంది. ఎవరూ లేనిది చూసి దొంగతనాలకు పాల్పడడం జరుగుతుంది. గ్రామంలో సిసి కెమెరాలు అమర్చుకుంటే దొంగతనాలు నివారించవ చ్చును. ఎవరైనా కొత్త వ్యక్తి గ్రామానికి వచ్చినప్పుడు సీసీ కెమెరాలలో రికార్డు అయ్యి మనం గుర్తించడానికి వీలు పడుతుంది. అదేవిధంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజల సహకారం ఉండాలని కోరారు.

**యువతకు సందేశం:**

గ్రామంలోని ప్రజలకు వారి పిల్లలను మంచిగా చదివించుకోవాలని, వారి యొక్క కదలికలను అబ్జర్వేషన్ చేసుకుంటూ వారికి ఉన్న అలవాట్లను గమనించుకుంటూ చెడుదారిన వెళ్లకుండా చూసుకోవాలని తెలియపరిచినారు. యువత చెడు దారిన పట్టినచో వారి తల్లిదండ్రులు పోలీసుల దృష్టికి తేవాలని సూచించినారు. అవగాహన సదస్సు అనంతరం గ్రామ ప్రజల ఎస్సై ప్రసాద్ రెడ్డి గారిని సన్మానించడం జరిగినది.

# కేంద్రం పూర్తి సహకారం అందించాలి

- **ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ**



**టీ మీడియా,జులై 30,న్యూఢిల్లీ :**

కేరళలోని వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి 80 మంది ప్రాణాలను బలిగొన్న నేపథ్యంలో పర్యావరణపరంగా పెరుగుతున్న ప్రకృతి వైపరీత్యాల నివారణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ మంగళవారం కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ లోక్‌సభలో మాట్లాడుతూ.. 'రెస్క్యూ రిలీఫ్ పనులకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలి. ఈరోజు వాయనాడ్‌లో అనేక విధ్వంసకర కొండచరియలు విరిగిపడ్డాయి. 80 మందికి పైగా మృతి చెందారు. ముండక్కై గ్రామం తెగిపోయింది. ప్రాణ నష్టానికి సంబంధించి ఇంకా అంచనా వేయలేదు. నేను రక్షణ మంత్రితో, కేరళ ముఖ్యమంత్రితో మాట్లాడాను. రెస్క్యూ, వైద్య సంరక్షణ కోసం సాధ్యమైన అన్నివిధాలుగా సహాయాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. మృతుల బంధువులకు తక్షణమే నష్టపరిహారం విడుదల చేయాలి. వీలైతే పరిహార మొత్తాన్ని పెంచొచ్చు. ముఖ్యమైన రవాణా కమ్యూనికేషన్ లైన్లను పునరుద్ధరించండి. వీలైనంత త్వరగా సహాయాన్ని అందజేయండి. బాధిత కుటుంబాల పునరావాసం కోసం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేయండి. మన దేశంలో గత కొన్నేళ్లుగా కొండచరియలు విరిగిపడడం ప్రమాదకరస్థాయిలో పెరిగింది. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలను మ్యాప్ చేయడం, ఉపశమన చర్యలు చేపట్టడం, పర్యావరణపరంగా ప్రమాదాలు తలెత్తే ప్రాంతాలలో పెరుగుతున్న విపత్తులను పరిష్కరించడానికి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరం' అని రాహుల్ అన్నారు.కేరళలో కుండపోత వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడి 80 మందికిపైగా మృతి చెందారు. ఈ ఘటనపై పార్లమెంటు ఉభయ సభలలో సభ్యులు విషాదం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది ప్రతిపక్ష సభ్యులు దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో జరిగిన ప్రాణ నష్టంపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయని ఆయన చెప్పారు. సిపిఐ(ఎం) జాన్ బ్రిట్టాస్ రక్షణ, హోం, ఆర్థిక మంత్రిత్వశాఖల సహాయాన్ని కోరారు.

## కేరళకు తమిళనాడు ప్రభుత్వం ఆపన్నహస్తం

**టీ మీడియా, జులై 30,చెన్నై :**



కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడి 107 మందికిపైగా మృతి చెందారు. వందలాది మంది గాయాలపాలయ్యారు. ప్రకృతి ప్రకోపానికి గురైన కేరళ రాష్ట్రానికి తమిళనాడు ప్రభుత్వం ఆపన్నహస్తం అందించింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ కేరళ రాష్ట్రానికి ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. సిఎం నిధుల కింద రూ. 5 కోట్లు విడుదల చేయాలని అధికారులను స్టాలిన్ ఆదేశించారు.కాగా, ఈ ఘటనపై స్టాలిన్, కేరళ సిఎం పినరయి విజయన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మృతులకు ఆయన సంతాపం ప్రకటించారు. ఈ కష్టకాలంలో తమిళనాడు ప్రభుత్వం తరపున అన్నివిధాలుగా సాయం చేస్తామని స్టాలిన్ హామీ ఇచ్చారు. అలాగే ఇద్దరు ఐఏఎస్ కేడర్ల నేతృత్వంలో రెస్క్యూటీమ్‌ను ఏర్పాటు చేశామని, ఆ టీమ్‌ను కేరళకు పంపిస్తున్నట్లు తెలిపారు. పది మంది వైద్యులు, నర్సులతో కూడిన ఓ వైద్య బృందాన్ని కూడా కేరళ రాష్ట్రానికి పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరోవైపు కర్ణాటక ప్రభుత్వం కూడా స్పందించింది. ఈ ఘటనపై కర్ణాటక సిఎం సిద్ధరామయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేరళ రాష్ట్రానికి అన్నివిధాలా సాయమందిస్తామని హామీ ఇచ్చారు.

## ఆశా వర్కర్లను అరెస్టు చేసిన పోలీసులు

- **నిరసన తెలిపే హక్కు లేదాని ఆవేదన**

**టీ మీడియా జులై 30 చిన్నంబావి:**



చిన్నంబావి మండలం లోని వివిధ గ్రామాల కు చెందిన ఆశ వర్కర్లు వనపర్తి జిల్లా లోని కలెక్టరేట్ ఎదురుగా ఆశా వర్కర్లు తల పెట్టిన శాంతి యుత ధర్నాను విజయవంతం చేయడానికి మండల కేంద్రం నుండి బయలు దేరారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆశా వర్కర్లను అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఆశ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే సమస్య సాధన కోసం శాంతి యుతంగా నిరసన తెలిపే కార్యక్రమానికి వెళుతున్న సందర్భంగా పోలీసులు అరెస్టు చేయడం తగదని, శాంతి యుతంగా నిరసన తెలిపే హక్కు కూడా మాకు లేదా అని పోలీసుల తీరు పై వారు మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా ఆశాలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.అనంతరం పోలీసులు ఆశా వర్కర్లను వారి సొంత పూచీకత్తు పై వారిని విడుదల చేశారు.





## పాఠశాలలో ఈ టెక్నో విజేతలకు ప్రతిభా పురస్కారాలు

**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో :**

వనపర్తి బ్రిలియంట్ పాఠశాలలో ఈ టెక్నో విజేతలకు ప్రతిభా పురస్కారాలను హైదరాబాద్ బ్రిలియంట్ విద్యాసంస్థల అధికార ప్రతినిధి రవీందర్ రావుల అందజేశారు. ముందుగా వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటి నీరు పోశారు. విద్యార్థులు ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు ఇప్పటి నుండే పె%శీ%పొంది%శీ%చు కోవాలని భవిష్యత్ లో పురస్కారాలు, అవార్డులు అందుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి బ్రిలియంట్ పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ ని దయానంద్ ముదిరాజ్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

**టీ మీడియా, జులై 30, గోదావరిఖని ప్రతినిధి:**



రామగుండం కమిషనరేట్ పరిధి రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో 11 మందిని మద్యం సేవించి డ్రైవ్ చేస్తున్న వారిని గుర్తించి గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ వెంకటేష్ ధ్రువ ముందు హాజరు పరిచారు. వీరికి రూ 22,000 జరిమానా విధించారు. రెండవసారి మద్యం సేవించి పట్టుబడిన భామిని భారత్ కు మూడు రోజులు జైలు శిక్ష విధించి కరీంనగర్ జైలుకు తరలించారు.

## కామేశ్వరి అమ్మవారికి పుట్టింటి సారె

**టీ మీడియా, జులై 30, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా పుట్టింటి సారెను సమర్పించారు. మంగళవారం మహానంది గ్రామానికి చెందిన మహిళలు,భవనాశి రమణయ్య, ఎల్లయ్య దంపతులు, దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున దంపతుల ఆధ్వర్యంలో కామేశ్వరీ అమ్మవారికి ఆషాఢ మాసపు పుట్టింటి సారె,వడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు. వీరికి ముందుగా మేళతాళాలు,వేదమంత్రాల నడుమ ఆలయ అధికారులు, వేద పండితులు రవిశంకర్ అవధాని స్వాగతించారు. ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ద్వారా పట్టువస్త్రాలు, సౌభాగ్య ద్రవ్యాలను భక్తితో సమర్పించినారు.అనంతరం ఆలయ వేదపండితులు, ప్రధానార్చకులు, అర్చకులు వీరికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందించారు.

## మహానందిలో నాగ సాధువులు పూజలు

**టీ మీడియా, జులై 30, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో ఉజ్జయిని క్షేత్రంలోని దత్తాశ్రమంలో ధునిపైన తపస్సులో ఉండే నాగసాధువులు మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. మంగళవారం దక్షిణభారత తీర్థయాత్రలో భాగంగా మహానంది క్షేత్రంలో పూజలు నిర్వహించారు.

## ఎస్పీని మర్యాద పూర్వకంగా కలసిన మాజీ మంత్రి

**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో :**



కొత్త ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన రావుల.గిరిధర్ కి నిరంజన్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. ప్రజాప్రతినిధులతో కలసి వారిని ఎస్పికి పరిచయం చేస్తూ మా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.లక్ష్మిపల్లి గ్రామములో ఇటీవల హత్యకు గురైన బి.ఆర్.ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి విషయములో శ్రద్ధతో విచారణ వేగవంతం చేసి నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎస్పి ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేశామని త్వరలో నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

## సుంకులమ్మ కర్రెమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పణ

**టీ మీడియా, జులై 30, మహానంది:**



మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో సుంకులమ్మ కర్రెమ్మ అమ్మవార్లను కాలనీ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో మంగళవారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు, బాల, బాలికలు అధిక సంఖ్యలో బోనాల ఎత్తుకొని అమ్మవారికి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు సుంకులమ్మ, కర్రెమ్మ అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించారు.

## తెలంగాణ విద్యుత్ కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ లోకూర్

**టీ మీడియా, జులై 30,హైదరాబాద్:**



తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ మదన్ బీమ్ రావు లోకూర్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో జస్టిస్ లోకూర్ నియామకం జరిగింది. 2011లో ఏపీ చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ లోకూర్ పనిచేశారు. గత ప్రభుత్వంలో విద్యుత్ ఒప్పందాలపై జస్టిస్ లోకూర్ విచారణ జరపనున్నారు. మాజీ సీఎం కేసీఆర్ విద్యుత్ కమిషన్ ఛైర్మన్‌ను మార్చాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కొత్త ఛైర్మన్‌ను నియమించాలని ఆదేశించడంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త ఛైర్మన్‌గా జస్టిస్ లోకూర్‌ను నియమించింది.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలి

- **కేవీపిఎస్ జిల్లా అధ్యక్షులు గంధం భగత్**

**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో :**



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలి కేవీపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ గంధం కేవీపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వనపర్తి జిల్లాలో సాంఘిక సంక్షేమ కస్తూరిబా ఎస్ఎంహెచ్ గురుకుల హాస్టల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యల వివరాల కోసం సర్వే నిర్వహిస్తున్నామని విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కేవీపిఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు భగత్ గంధం ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఈ సందర్భంగా గోపాల్ పేట్ మండల కేంద్రంలో గల సంక్షేమ కస్తూర్బా హాస్టళ్ళను సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది విద్యా సంవత్సరం ప్రారంభమై నెల 15 రోజులు అవుతున్న హాస్టల్ విద్యార్థులకు పెట్టెలు, గ్లాసులు, ప్లేట్లు, దుప్పట్లు, బెడ్లు ఇవ్వలేదని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు బాత్రూములు లేవన్నారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో మౌలిక వసతులు సరిగా లేక ఆడపిల్లలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని పెండింగ్ లో ఉన్న ప్యాకెట్ మనీ డబ్బులు వెంటనే ఇవ్వాలని మెనూ సక్రమంగా అమలు చేయాలని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆట వస్తువులు క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీల పెంపుకు బడ్జెట్ పెంచాలని విద్యార్థుల హెల్త్ చెకప్ కు డాక్టర్లను నియమించాలని కోరారు. సమస్యల వివరాలు పరిష్కారం కోసం దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపిఎస్ మండల కార్యదర్శి సుధాకర్, హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు

- **మాజీ ఎంపీపీ**

**టీ మీడియా,జులై 30,పెద్దపల్లి బ్యూరో :**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా పాఠశాల అభివృద్ధికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రూ 15 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు స్థాయిని మించి ఉండడంతో విద్యార్థులకు క్లాస్ రూమ్స్ కు, పండుకోవడానికి ఇబ్బంది అవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ,జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష దృష్టికి తీసుకువెళ్లి పాఠశాలపై అదనపు గదులకు రూ 15 లక్షలు, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా రూ 10 లక్షల నిధులు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. పాఠశాల ఇబ్బందులు తెలుసుకొని నిధులు మంజూరు చేయించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, నాయకులు మాదాసి సతీష్, బంగారు రమేష్, పొట్యాల మొండయ్య, కాసర్ల మల్లారెడ్డి, జింక ఎల్లేష్, తాండ్ర సురేష్ తదితరులు ఉన్నారు.

## మహానందీశ్వరుని సేవలో ఏపీ ఎన్జీవోస్ జనరల్ సెక్రెటరీ పూజలు

**టీ మీడియా, జులై 30, మహానంది:**



మహానంది పుణ్యక్షేత్రంలో మంగళవారం ఎన్జీవోస్ జనరల్ సెక్రెటరీ పురుషోత్తమ నాయుడు, కార్యవర్గ సభ్యులు పూజలు నిర్వహించారు. ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు.శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఆలయ అధికారులు శేష వస్త్రాలతో సత్కరించిగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.వీరి వెంట నంద్యాల, కర్నూలు జిల్లా అధ్యక్షులు వెంగళ రెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ ప్రసంగాలు చేయొద్దు

- **సభ్యులకు స్పీకర్ విజ్ఞప్తి**

**టీ మీడియా, జులై 30, హైదరాబాద్:**



శాసనసభ సమావేశాలు తిరిగి మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాల్లోనూ ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. సభ ప్రారంభం కాగానే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్కిల్స్ యూనివర్సిటీ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం మరో 19 పద్దులపై శాసనసభలో చర్చ మొదలు పెట్టారు. ఈ క్రమంలో సభాపతి మాట్లాడుతూ.. ఇవాళ తెల్లవారుజాము 3.15 గంటల వరకు సభ జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నిన్నటిలా సుదీర్ఘ ప్రసంగాలు చేయవద్దని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. సబ్జెక్ట్‌పైనే మాట్లాడాలని సభ్యులందరికీ సూచించారు. అనంతరం మరో 19 పద్దులపై శాసనసభలో చర్చ మొదలైంది. ఇవాళ్టి సమావేశాల్లో వ్యవసాయం, సహకార, నీటిపారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, గృహనిర్మాణం, పౌరసరఫరాలు, పశుసంవర్ధక, పర్యాటక, క్రీడాశాఖలు, అటవీ, దేవదాయ, మైనార్టీ, చేనేత, స్త్రీ శిశు సంక్షేమశాఖ పద్దులపై చర్చ జరుగుతోంది. వీటన్నింటిపై చర్చ జరిగిన తర్వాత ఇవాళ మంత్రులు చర్చకు సమాధానం ఇస్తారు. అయితే ఒకేరోజు 19 పద్దులపై చర్చ పెట్టడం సరికాదని కేటీఆర్ అన్నారు.

## విధుల్లో అలసత్వం తగదు

- **జిల్లా అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్**

**టీ మీడియా, జులై 30, గోదావరిఖని ప్రతినిధి:**



రామగుండం మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో అధికారులు విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా అదనపు కలెక్టర్ జి.వి, శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. రామగుండం తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించిన అదనపు కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న ధరణి, భూసేకరణ, పలు సర్టిఫికెట్ల జారీ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సిబ్బంది విధులు, కార్యాలయంలో రికార్డులు,పెండింగ్ ధరణి దరఖాస్తులు, ప్రజావాణి, సిఎంఓ కార్యాలయ దరఖాస్తులు, జిఎల్ఎం, డేటా కరెక్షన్, టిఎం 33 పరిష్కారానికి సూచనలు, మెసేజ్ ద్వారా జారీ చేసే విధంగా చేయాలన్నారు. ముఖ్యంగా కార్యాలయానికి హాజరయ్యే సామాన్య ప్రజలపై మర్యాదపూర్వకంగా మెదలాలని, ఓపికతో సమాధానాలు ఇవ్వాలని, త్వరిగతిన పత్రాలను జారీ చేయాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వివరించారు.

## ఫలించిన ఎస్.ఐ. అవగాహన కార్యక్రమం

- **సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల సహకారం**
- **స్థల పరిశీలన చేసిన ఎస్.ఐ.**

**టీ మీడియా,జులై 30, చిన్నంబావి:**



చిన్నంబావి మండలం బెక్కెం గ్రామం లో ఎస్.ఐ. పబ్బతి రమేష్ , ఆధ్వర్యం లో సోమవారం నాడు సైబర్ క్రైమ్, దొంగతనాలు, రోడ్ ప్రమాదాల, పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆ కార్యక్రమానికి చేరువైన గ్రామ ప్రజలు ,రైతు కమిటీ సభ్యులు,సీసీ కెమెరాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న విషయాన్ని రైతు కమిటీ సభ్యులు ఎస్.ఐ. పబ్బతి రమేష్, కు తెలియజేశారు.విషయం తెలుసుకున్న ఎస్ఐ రమేష్,వెంటనే గ్రామానికి చేరుకొని రైతు కమిటీ సభ్యులను కలిసి సీసీ కెమెరాల ఏర్పాటు కు గ్రామ ప్రజలు సహకరించడం అభినందనీయం అని అన్నారు.గ్రామం లో సీసీ కెమెరాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో అట్టి స్థలాన్ని మీరే ఎంపిక చేయాలని రైతు కమిటీ సభ్యులు ఎస్ఐ నీ కోరారు.రైతు కమిటీ సభ్యుల తో కలిసి ఎస్ఐ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే ప్రదేశాలను ఎంపిక చేశారు.గ్రామం లో పదహారు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ ప్రజల, ను రైతు కమిటీ సభ్యుల ను, ఎస్.ఐ అభినందించారు.ఈ కార్యక్రమం లో ఎస్.ఐ. వెంట గ్రామ ప్రజలు, రైతు కమిటీ సభ్యులు, మందడి కృష్ణ, బాలకిష్టి, బాలస్వామి, కాంతయ్య , గోపాల్, లాలూ పాషా, మందడి శివ, వెంకటస్వామి, రాజు, లింగ స్వామి, తదితరులు, పాల్గొన్నారు.

## సరైన పత్రాలు ఉంటేనే రవాణా చేసుకోవాలి

**టీ మీడియా,జులై 30, పెద్ద దోర్నాల :**



పెద్ద దోర్నాల మండలం లోని నవత ట్రాన్స్పోర్ట్ ని తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు లకు సంబందించిన బిల్లులను పరిశీలించి ఏ .ఏ డీలర్స్ కి నెల రోజులనుండి వచ్చిన సరుకును తనిఖీ చేయడం జరిగింది. రైతులు విత్తనాలు ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసిన రైతులకు బిల్లులను ఇవ్వాలని చెప్పడము జరిగింది. పీడీసీసీ బ్యాంకు వారికీ మండలం లోని కౌలు రైతుల జాబితాను ఇచ్చి వారికీ క్రాప్ లోన్స్ ఇచ్చేలా చూడాలని బ్యాంకు మేనేజర్ కి మండల వ్యవసాయ అధికారి తెలియజేయడము జరిగింది.

# పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలి

- కలెక్టర్ తో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి భేటీ



**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గంలో గతంలో మంజూరు అయిన పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.సాగునీటి కోసం చేసిన ప్రతిపాదనలు యధావిధిగా చేపట్టాలి.మాజీ మంత్రి మంగళవారం బి.ఆర్.ఎస్ ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గంలో వివిధ మండలాలలో జిల్లా కేంద్రములో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు నిధులు మంజూరి ఉండి ఆగిపోయాయని ఇట్టి పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి కి విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా రైతుల విస్తృత ప్రయోజనాలకోసం చేపట్టినసాగునీటి సంబంధించి పెండింగ్ పనులు ఎటువంటి మార్పులు లేకుండా యధావిధిగా చేపట్టాలి అని విజ్ఞప్తి చేశారు. ఘణపూర్ , బుద్దారం చెరువులను ప్రత్యేక జి.ఓ ద్వారా 3500 నుండి 5000 వేల ఆయకట్టుకు ఉపయోగపడే విధంగా ప్రతిపాదనలు చేసి పనులు చేపట్టడం జరిగింది.నేటి ప్రభుత్వంలో కొన్ని మార్పులు చేస్తూ పనులు కొనసాగిస్తున్నారు దాన్ని వల్ల వేలాది రైతులు నష్టపోయే అవకాశం ఉంటుంది కాబట్టి గత ప్రతిపాదనల ప్రకారమే నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. మామిడిమాడ రిజర్వాయర్ పూర్తి చేయాలి అని విజ్ఞప్తి చేశారు.కర్నే తాండా కాంట్రాక్టు ఏజెన్సీ ప్రతిపాదించిన విధంగా పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.50కోట్లతో చేపట్టే రామన్నగుట్ట రిజర్వాయర్(డీ 8.యం. జే 4) కాశీమ్ నగర్, రేమొద్దుల,అంజనగిరి పరిధిలో పనులకు టెండర్ పిలవాలని విజ్ఞప్తి చేశారు. బుగ్గవాగు చెక్ డ్యాం నందు భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా భూములు కేటాయించాలి అని విజ్ఞప్తి చేశారు.నాగవరం,రాజానగరం పరిధిలో ఉన్న భూములపై దేవాదాయ శాఖ నిషేధిత జి.ఓ ఎత్తివేయాలని కోరారు. సవాయిగుడెం, నాచనహళ్లి మధ్యలో ఉన్న జమ్ముల తాండకు అసంపూర్తి రోడ్డు పనులు పూర్తి చేయాలి. కె.ఎల్. ఐ కెనాల్స్ ద్వారా నీళ్ళు వెంటనే విడుదల చేయించేవిధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.జేఎన్టీయు ఇంజనీరింగ్ కాలేజీ కోసం 5కోట్లు మొదటివిడత,రెండో విడత 32కోట్లు మంజూరి వున్నాయి వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్ పనులు ప్రారంభించాలి. అగ్రికల్చర్ కాలేజీ ఒక కోటి 50లక్షలు మంజూరు ఉన్నాయి వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.వనపర్తి పెబ్బేరు రోడ్ 9కి.మీ ప్రారంభించాలి. పాలిటెక్నిక్,నూతన హాస్టల్స్,ప్యాలెస్ ఆధునీకరణ చిట్యాల, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి.ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని విజ్ఞప్తి.అసంపూర్తిగా ఉన్న రోడ్ విస్తరణ పాలిటెక్నిక్ నుండి రామాలయం వరకు చేపట్టాలి. ఎస్డీఎఫ్ నిధులలో 5 కోట్లు మాత్రమే ఖర్చు జరిగింది. మిగతా 15కోట్లు నిధులు పనుల కోసం ప్రారంభించాలి. పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభించాలి. టౌన్ హాల్ మిగతా పనులు పూర్తిచేసి ప్రారంభించాలి. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెస్టైడ్ మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి. 33/11కే.వి మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి.డ్రైనేజీలు, పోల్స్ పెబ్బేరు పట్టణంలో మార్చాలి. రోడ్ల విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్లాట్లు కేటాయించాలి.పెబ్బేరు నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి. అమృత్ సంబంధిత పనులు ప్రారంభించాలి. పై అభివృద్ధి పనులు గూర్చి వివరించారు. ప్రజాప్రతినిధులు తమ సమస్యలన్నీ కలెక్టర్ గా దృష్టికి తీసుకువచ్చారు. సావధానంగా విన్న కలెక్టర్ గతములో ప్రారంభం అయిన పనుల పట్ల పూర్తి అవగాహన ఉన్నందున పెండింగ్ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్, గ్రంధాలయ మాజీ ఛైర్మన్ బి.లక్ష్మయ్య,మాజీ జెడ్పీటీసీలు సామ్యానాయక్, రఘుపతిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఎద్దుల.కరుణశ్రీ,వైస్ ఛైర్మన్ కర్రెస్వామి,మాజీ మార్కెట్ ఛైర్మన్ లక్మారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి,జగన్నాథం నాయుడు, మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాజీ ఎం.పి.పి సేనాపతి, తిరుపతయ్య, పృథ్వీ రాజ్,రైతు సమితి నాయకులు గౌడ నాయక్, దేవర్ల. నరసింహ, చంద్రశేఖర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,రాళ్ళ.కృష్ణయ్య,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్, సయ్యద్ . జమేల్, సూర్యవంశపు. గిరి, జోహేబ్ హుస్సేన్,చిట్యాల. రాము,ముద్దుసర్, పాల్గొన్నారు.

# పోలీసు అంటే భద్రత అని భరోసా రావాలి

- మంత్రి వంగలపూడి అనిత




**టీ మీడియా, జులై 30 ,విశాఖ :**
పోలీసు అంటే భయం కాదు, పోలీసు అంటే భద్రత అని భరోసా రావాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పోలీసులకు సూచించారు. మంగళవారం ఉదయం విశాఖ పోలీస్ కమిషనరేట్ హాల్లో మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ %ా% విశాఖ నుంచి అన్ని జిల్లాల ఎస్పీ లతో సమీక్ష నిర్వహించామన్నారు. గంజాయి నివారణ మీద, పోలీస్ సంక్షేమం మీద సమీక్ష నిర్వహించామన్నారు. ఎక్కడ ఏం జరిగిన దాని వెనుక గంజాయి ఉందని చెప్పారు. ఈ ఐదు జిల్లాల్లో గంజా నియంత్రణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఏజెన్సీ లో గంజాయి పంట మీద సిసి కెమెరాలతో నిఘా పెట్టామని తెలిపారు. గంజాయి నివారణ పై మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించామని చెప్పారు. హెూం మంత్రి, విద్యా శాఖ మంత్రి, గిరిజన శాఖ మంత్రి, అబ్కారీ మంత్రి కలిసి ఈ ఉపసంఘంగా పనిచేస్తోందన్నారు. గంజాయి వివరాలు ఇస్తే వారికి బహుమతి ఇస్తామని మంత్రి అనిత ప్రకటించారు. అన్ని జిల్లాలో కూడా ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. మైనర్ బాలిక విషయంలో పోక్సో చట్టం అమలు అవుతోందన్నారు. విశాఖలో గంజాయి సేవించే వారికి అనుకూల ప్రాంతాలను గుర్తించి వాటిని మీద పోలీసు దఅష్టి పెట్టారని చెప్పారు. పోలీసు విభాగాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలన్నారు. డ్రగ్స్ సేవించిన వ్యక్తిని పరీక్షించి నిర్ధారించే పరికరాలు లేవని అన్నారు. గత ఐదేళ్లలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఐదేళ్ళలో అధునాతన పరికరాలు వాహనాలు నిర్వహణ లేదని ధ్వజమెత్తారు. పోలీస్ వ్యవస్థ మళ్ళీ పటిష్టంగా పని చేస్తుందని అనిత చెప్పారు. సోషల్ మీడియాలో హెూంశాఖ మీద , హెూం మంత్రి అయిన తనపై బురద జలుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక శాఖ పని తీరు మీద గత ఐదేళ్ల ప్రభుత్వ విఫల విధానం మీద తాను మాట్లాడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. పోలీసులకు సంక్షేమ దఅష్టి పెట్టామని తెలిపారు. పోలీసు అంటే భయం కాదు, పోలీసు అంటే భద్రత అని భరోసా రావాలని అనిత కోరారు. తమ కూటమి ప్రభుత్వ నేర నియంత్రణ చేస్తుందని స్పష్టం చేశారు. మహిళా భద్రత మీద మరింత పటిష్టంగా పని చేస్తున్నామన్నారు. తిరిగి మళ్ళీ గాడిలో పెట్టడానికి కొంత సమయం పడుతుందన్నారు. పోలీసులకు వీక్ ఆఫ్ మీద పరిశీలిస్తామన్నారు. గత ప్రభుత్వం లో సరెండర్ లీవులు లేకుండా చేశారని ఆరోపించారు. తమ కూటమి ప్రభుత్వంలో సరెండర్ లీవు నిధులిస్తామన్నారు. చివరికి ఎన్నిక సమయంలో పక్క రాష్ట్రం నుంచి తుపాకులు తెచ్చుకున్నామని చెప్పారు. పోలీసు అకాడమీ లేని రాష్ట్రం మన రాష్ట్రమే కావడం విచారకరమన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో అమరావతి కట్టడానికి నిధులిస్తే అమరావతిలో కట్టడం ఇష్టం లేక, కట్టడం మానేశారని మండిపడ్డారు. సోషల్ మీడియా మీద దఅష్టి పెడతామని మంత్రి అనిత అన్నారు.

## విద్యుత్తు ప్లాంటును ఏర్పాటు చేయాలి

- అసెంబ్లీలో ప్రస్తావన చేసిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్



**టీ మీడియా, జులై 30 గోదావరిఖని ప్రతినిధి:**
రామగుండం పరిధిలో ఎనిమిది వందల మెగావాట్ల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఫ్లవర్ పాండు ఏర్పాటు చేయాలని, అసెంబ్లీలో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ప్రసంగించారు. అదేవిధంగా పత్తిపాక రిజర్వాయర్ తోపాటు ఎల్లంపల్లి అంతర్గాం పాలకుర్తి లిఫ్ట్ పనులు పూర్తి చేసే చేస్తే ఉమ్మడి మండలాలు సస్యశ్యామల మవుతాయని, సబ్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కు కృషిచేసిన ముఖ్యమంత్రి డిప్యూటీ ముఖ్యమంత్రికు ధన్యవాదాలు తెలిపారు. సబ్ సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని మళ్లీ రామగుండంక పూర్వ వైభవం తీసుకొస్తామని మాంచిస్టర్ ఆఫ్ సిటీగా రాముండం పూర్వ వైభవం తీసుకువస్తానని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రామగుండం నియోజకవర్గ ప్రాంతం అభివృద్ధి లో వెనకంచ ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చాక మంత్రి శ్రీధర్ బాబు గారి సహకారంతో సబ్ సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని తెలిపామని అన్నారు. వీటికి స్పందించినట్లు పేర్కొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా, జులై 30, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో బసవన్న గడ్డ 31వ వార్డు లో మరణించిన అనిల్ గౌడ్ కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి. వనపర్తి పట్టణంలో 31వ వార్డుకు చెందిన అనిల్ గౌడ్ మరణించడం జరిగింది. స్థానిక బండారు విజయలక్ష్మి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఫజల్, బాలరాజ్ గౌడ్, అందరూ కలిసి మరణించిన అనిల్ గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

## ఛాంబర్‌కు వెళ్లినంత మాత్రాన బీఆర్ఎస్‌లో చేరినట్లేనా?

**-ఎమ్మెల్యే బండ్ల కాంగ్రెస్‌లోనే ఉంటారు**

**- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**టీ మీడియా, జులై 30,హైదరాబాద్ బ్యూరో :**
గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వ్యవహారం కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. ఎమ్మెల్యే బండ్ల.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే బండ్ల తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరతారనే వార్తలపై కాంగ్రెస్ నాయకులు స్పందించారు. కేటీఆర్ ఛాంబర్ కు వెళ్లినంత మాత్రాన ఎమ్మెల్యే బండ్ల బీఆర్ఎస్ లో చేరినట్లేనా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎక్కడికీ వెళ్లరని, కాంగ్రెస్ తోనే ఉంటారని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు.

**ఛాంబర్ కు వెళ్లినంత మాత్రాన పార్టీలో చేరినట్లా**

"ఛాంబర్ కు వెళ్లినంత మాత్రాన పార్టీలో చేరినట్లా? కేటీఆర్ కూడా నా ఛైర్ దగ్గరకి వచ్చి మాట్లాడారు. ఆయన కాంగ్రెస్ లో చేరినట్లేనా? బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అలాగే కలిసి ఉంటారు. ఆయన ఎక్కడికీ వెళ్లరు. జగదీశ్ రెడ్డిని నేను అన్న మాటలకు ఆయనే ఒప్పుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి అమెరికా వెళ్తే.. నేను ఉన్నాగా చూసుకోవడానికి. బీఆర్ఎస్ కు నేను చాలు. బీఆర్ఎస్ ఎత్తేసిన అన్ని వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ ఇస్తాం. ఉప్పల్ %-% నారపల్లి ఫ్లై ఓవర్ కు త్వరలోనే రీ టెండర్. వర్షా కాలంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు మరమ్మతులు చేపడతాం. ప్రతిపక్ష పాత్ర కీలకమైనది. కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడే ఆ పార్టీపై ఆశలు వదులుకున్నారు. కేసీఆర్ కు ప్రజలపై ప్రేమ లేదు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ముగ్గురూ కలిసి రేవంత్ రెడ్డిని ఓడించలేకపోయారు. రేవంత్ రెడ్డికి వాళ్లు ఎలా సరిపోతారు?".

**ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి ఓపిక లేదు- యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

"గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి ఓపిక లేదు. అక్కడ ఆయన చెప్పినట్లు పార్టీ యావత్ ప్రయార్టీ ఇచ్చాము. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన మనుషులకు అవకాశాలు ఉండాలని అడిగాడు. దానికీ సరే అన్నాము. జిల్లాలో బీసీ మహిళ అయిన జెడ్పీ చైర్మన్ ను ఎక్కడికీ రావొద్దు, ఆమెను అధికార కార్యక్రమాలకు పిలవొద్దు అన్నారు. ఇది సాధ్యం కాదని అన్నాము. అది సరికాదన్నాము. ఒక ఎమ్మెల్యే అయి ఉండి పార్టీలో, అధికారులపై గ్రిప్ సంపాదించుకోవాలి. అధికారంలో ఉన్నపుడే బీఆర్ఎస్ మమ్మల్ని ఏమీ చేయలేకపోయింది. ఇప్పుడేం చేస్తుంది. DMK, TDP లాంటి పార్టీలకు ఒక ఫిలాసఫీ ఉంది. బీఆర్ఎస్ కి ఏ ఫిలాసఫీ ఉంది. %దీ% తొలగించి %ు% పెట్టే దమ్ముందా? దేశంలో అన్నీ కాంగ్రెస్ కి అనుకూలంగా ఉన్నాయి.
మోడీకి డౌన్ ఫాల్ స్టార్ట్ అయ్యి రాహుల్ గాంధీ కి గ్రాఫ్ పెరిగింది. రాష్ట్రంలో పథకాలు అమలు కావడం లేదన్నారు. అన్నీ చేసి చూపిస్తున్నాము కదా. యాదాద్రి పవర్ ప్లాంట్ లో కుంభకోణం గురించి ఎందరికి తెలుసు.

**తెల్లం వెంకటరావు ఎక్కడికీ పోరు :మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

"తెల్లం వెంకటరావు ఎక్కడికీ పోరు. పాత పరిచయం కాబట్టి కలసి ఉంటారు. మా దగ్గరికి వచ్చిన వాళ్లు ఎవరూ ఇబ్బంది కలగకుండా ఉంటారు. మా దగ్గర ప్రేమ రాజకీయాలు ఉంటాయి. ఎవరూ ఎక్కడికీ పోరు".

**ఎమ్మెల్యేలు ఎవరూ బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదు- విప్ ఆది శ్రీనివాస్**

"ఎమ్మెల్యేలు ఎవరూ బీఆర్ఎస్ వైపు వెళ్లడం లేదు. బీఆర్ఎస్ వాళ్లు కావాలని చేసుకుంటున్న ప్రచారం. బండ్ల కృష్ణమోహన్ కు అక్కడి స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నాయో తెలియదు. బీఆర్ఎస్ కావాలని లీక్ లు ఇస్తోంది. అందరు ఎమ్మెల్యేలు ఉంటారు. ఇంకా కొత్త వాళ్లు జాయిన్ అవుతారు."

**నేను కచ్చితంగా మంత్రిని అవుతా:ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

నేను కచ్చితంగా మంత్రిని అవుతా. ఏం మంత్రి అవుతా అనేది మాత్రం చెప్పలేను. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి గెలిచిన ఏకైక ఎమ్మెల్యేను నేను. నాకు మంత్రి పదవి రాకుండా ఎలా ఉంటుంది? రాష్ట్ర జనాభాలో 40శాతం జనాభా హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలదే. నాకు మంత్రి పదవి ఇవ్వకపోతే హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలను విస్మరించినట్లే.

మొదటి పేజీ తరువాయి.....

# పార్టీల దృష్టి ఆ వర్గాలపైనే..

**యూపీలో ఊపందుకున్న కుల సమీకరణాలు**

**టీ మీడియా, జులై 30, ఉత్తర్‌ప్రదేశ్:**
లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కి ఊహించని దెబ్బకొట్టిన ఉత్తర్‌ప్రదేశ్‌లో అధికార, విపక్ష కూటమి పార్టీలు మరో రెండేళ్లలో రానున్న అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నాయి. జరిగిన నష్టాన్ని పూడ్చుకుని మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందాలని కమలనాథులు భావిస్తుంటే.. లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే అసెంబ్లీ ఎన్నికల్లోనూ వివిధ సామాజికవర్గాలను ఆకట్టుకుంటూ కలసికట్టుగా కమలదళాన్ని ఓడించాలని విపక్ష కూటమి పార్టీలు సమాజ్‌వాదీ , కాంగ్రెస్భావిస్తున్నాయి.ఈక్రమంలోవివిధవర్గాలప్రజలనుఆకట్టుకునేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రత్యర్థిని చిత్తు చేసే ప్రయత్నాల్లో రెండు కూటములు మునిగి తేలాయి. రాజకీయ చదరంగంలో ఒకరికొకరు 'చెక్ మేట్' పెట్టేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి.ముందుగా భారతీయ జనతా పార్టీ విషయానికొస్తే.. యాదవులు మినహా ఇతర ఓబీసీ సామాజికవర్గాలు, అగ్రవర్ణాలు, దళిత వర్గాల్లో కొందరి అండతో వరుసగా విజయాలు సాధిస్తూ చ్చిన ఈ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో ఈ మూడు వర్గాలు దెబ్బకొట్టాయి. మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారని విపక్షాలు చేసిన ప్రచారం ప్రభావంతో దళిత, ఓబీసీ వర్గాల్లో చాలా మంది దూరమవగా.. టికెట్ల కేటాయింపులో ఠాకూర్లకు తగిన ప్రాతినిథ్యం, ప్రాధాన్యత దక్కలేదన్న ఆక్రోశానికి తోడు.. తమ వర్గానికే చెందిన యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను బీజేపీ అగ్రనాయకత్వం దూరం పెడుతోందన్న భావన ఆ వర్గం ఓటర్లలో నెలకొంది. ఫలితంగా వారంతా కలసికట్టుగా బీజేపీకి పూర్తి వ్యతిరేకంగా పనిచేశారు. తమ సంఖ్యాబలం పెద్దగా లేనప్పటికీ, రాష్ట్రంలో భూస్వామ్య సామాజికవర్గమైన ఠాకూర్లు%ొ% అనేక ఇతర వర్గాలను ప్రభావితం చేయగలరు. ఈ కారణాలు బీజేపీకి శరాఘాతంగా మారాయి. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు (80) ఉన్న ఈ రాష్ట్రంలో కమలదళం గత ఎన్నికలతో పోల్చితే ఏకంగా 9.57 శాతం ఓట్లను కోల్పోయి 43.31% ఓట్లతో కేవలం 36 సీట్లను గెలుపొందగలిగింది. అదే సమయంలో విపక్ష కూటమి 19.05 శాతం ఓట్లను పెంచుకుని 43.52% ఓట్లతో 43 సీట్లను గెలుపొందింది. ఒక్క సీటులో ఈ రెండు కూటముల్లోనూ లేని ఆజాద్ సమాజ్ పార్టీ అధినేత చంద్రశేఖర్ ఆజాద్ గెలుపొందారు. అధికార, విపక్ష కూటముల మధ్య ఓట్ల శాతంలో పెద్ద తేడా లేనప్పటికీ బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ దాదాపు 10 శాతం ఓట్లను కోల్పోవడంతో సీట్ల సంఖ్యలో భారీగా కోత పడింది. ఈ ఎన్నికల ఫలితాలపై జాతీయ, రాష్ట్రస్థాయిలో అంతర్మథనం, ఆత్మపరిశీలన చేసుకున్న కమలదళం.. తమకు దూరమైన దళిత, ఓబీసీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకునే ప్రయత్నాలు చేస్తోంది.అదే సమయంలో సమాజ్‌వాదీ పార్టీ తన రాజకీయ పునాదిని పిఛ్‌డా (వెనుకబడిన తరగతులు), దళిత్, అల్ప సంఖ్యాక్ (మైనారిటీ) %-% వర్గాలకు మాత్రమే పరిమితం చేయకుండా, అగ్రవర్ణాల్లో గణనీయమైన సంఖ్యలో ఉన్న బ్రాహ్మణులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తోంది. తద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది రాష్ట్ర అధికార పీఠంపై పాగా వేయాలని అఖిలేశ్ యాదవ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో ఆ పార్టీ శాసనసభాపక్ష నేతగా బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మాతా ప్రసాద్ పాండేను నియమించారు. నిజానికి ఈ బాధ్యతను తమ కుటుంబానికి చెందిన శివపాల్ యాదవ్ లేదా పార్టీలో సీనియర్లుగా ఉన్న ఇంద్రజిత్ సరోజ్, రామ్ అచల్ రాజ్‌భర్ తూఫానీ సరోజ్ వంటి ఓబీసీ నేతల్లో ఒకరిని నియమిస్తారని అందరూ భావించారు. కానీ అందరి ఊహలు, అంచనాలను తలకిందులు చేస్తూ అఖిలేశ్ యాదవ్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది.

### ఓబీసీ-దళిత ఓట్ల కమల దళం కన్ను

బీజేపీకి బలమైన ఓటుబ్యాంకుగా నిలిచిన ఓబీసీల్లో విశ్వాసం కల్గిస్తూ.. దళితవర్గాలను ఆకట్టుకోవడంపై బీజేపీ దృష్టి సారించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత యూపీలో పార్టీలో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నియమితులైన వారిలో ఓబీసీ, దళిత వర్గాలకు చెందిన నేతలకు అగ్రభాగం దక్కింది. మోడీ ప్రభుత్వం శనివారం కొత్తగా ఆరుగురు గవర్నర్లను నియమించింది. వారిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నేతలున్నారు. ఒకరు సంతోష్ కుమార్ గంగ్వార్ కాగా, మరొకరు లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య. సంతోష్ కుమార్ గంగ్వార్‌ను జార?ండ్ గవర్నర్‌గా నియమించగా, లక్ష్మణ్ ఆచార్యను అస్సాం గవర్నర్‌గా నియమిస్తూ.. మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. గవర్నర్ నియామకానికి ముందు, స్వామి ప్రసాద్ మౌర్య రాజీనామాతో ఖాళీ అయిన శాసన మండలి స్థానానికి మౌర్య సామాజిక వర్గానికి చెందిన బహెూరన్ లాల్ మౌర్యను బీజేపీ ఎమ్మెల్సీగా చేసింది. సంతోష్ కుమార్ గంగ్వార్ మరియు బహెూరన్ లాల్ మౌర్య ఇద్దరూ ఓబీసీ వర్గాలకు చెందిన నేతలే. ఇకపోతే లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య దళిత వర్గానికి చెందిన నేత.ఓబీసీ ఓట్ల ఆధారంగానే ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ తన రాజకీయ అజ్ఞాతవాసాన్ని ముగించింది 2014 నుంచి వరుసగా విజయాలు సాధిస్తూ వచ్చింది. 2014 ఎన్నికల్లో యాదవేతర ఓ బీసీ లు, జాతవేతర దళితులపై దృష్టి సారించి బలమైన సోషల్ ఇంజనీరింగ్ చేసింది. అప్పటి వరకు ఓబీసీల పేరుతో యాదవులకు మాత్రమే ప్రాధాన్యత దక్కగా, దళిత రాజకీయాల్లో 'జాతవ్' వర్గానికి చెందిన దళితులకు మాత్రమే ప్రాధాన్యత దక్కింది. బీజేపీ సోషల్ ఇంజనీరింగ్ ఫలితంగా ఈ రెండు వర్గాల్లో మిగతా సామాజికవర్గాలు కమలదళం వెంట నడిచాయి. అయితే 2024 లోక్‌సభ ఎన్నికలలో సమాజ్‌వాదీ పార్టీ పి డిఎ (ఓబీసీ, దళిత, మైనారిటీ) ఫార్ములా కారణంగా బీజేపీ సోషల్ ఇంజనీరింగ్ ఫలించలేదు. యాదవులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తారన్న ముద్రను చెరిపి వేయాలన్న సంకల్పంతో అఖిలేశ్ యాదవ్ తన కుటుంబానికి చెందిన 5 గురు యాదవులకు తప్ప మరెవరికీ టికెట్ ఇవ్వకుండా ఇతర ఓబీసీ వర్గాలకు టికెట్లు కేటాయించారు. ఫలితంగా కుర్మీ, కొయేరీ, నిషాద్ వంటి ఓబీసీ కులాలు ఈసారి సమాజ్‌వాదీ పక్షాన నిలిచాయి.

### నిర్ణయాత్మక శక్తిగా ఓబీసీలు

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 56 శాతం జనాభా ఉన్న ఓబీసీలు రాజకీయంగా నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు. అందుకే అన్ని పార్టీలు ఈ వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఓబీసీ కులాల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే, బీజేపీ, దాని మిత్రపక్షాల ఓట్ల శాతం తగ్గుముఖం పట్టగా, ఎస్పీ, కాంగ్రెస్ కూటమికి లబ్ధి చేకూరింది. ఓబీసీ ఓట్లు జారిపోవడంతో యూపీలో బీజేపీ సీట్లు 2019తో పోలిస్తే 29 సీట్లు తగ్గాయి. ఈ సీట్ల సంఖ్యతో బీజేపీ మెజారిటీకి దూరంగా ఉండి మిత్రపక్షాల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది.లోక్‌సభ ఎన్నికల ఫలితాలు మిగిల్చిన చేదు అనుభవం నుంచి తేరుకున్న కమలదళం 2027 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి సారించింది. తన రాజకీయ సమీకరణాలను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తోంది. ఇందుకోసం రాష్ట్రంలో జరిగే అన్ని నియామకాల్లోనూ ఓబీసీలకే పట్టం కడుతున్నారు. ఓబీసీలను తమకు అనుకూలంగా మలచుకునేందుకు బీజేపీ కింది స్థాయి నుంచి కసరత్తు ప్రారంభించింది. జులై 29న లక్నోలో బీజేపీ ఓబీసీ విభాగం సమావేశం నిర్వహించింది. ఇందులో సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.

### సమాజ్‌వాది పార్టీ వ్యూహాలు ఇలా..

అదే సమయంలో లోక్‌సభ ఎన్నికల నాటికి ఏర్పడిన రాజకీయ వాతావరణాన్ని 2027 వరకు కొనసాగించడమే కాకుండా 2024లో వచ్చిన ఓట్ల శాతాన్ని మరింత పెంచుకునేందుకు ఎస్పీ ప్రయత్నిస్తోంది. ఇందుకోసం బీజేపీ ప్రధాన ఓటు బ్యాంకుగా భావించే బ్రాహ్మణ వర్గాన్ని తమవైపు తిప్పుకోవడం కోసం మాతా ప్రసాద్ పాండేను శాసనసభా పక్ష నేతగా నియమించింది. మాతా ప్రసాద్ పాండే యూపీలోని పూర్వాంచల్ ప్రాంతం నుండి వచ్చారు. ఇక్కడ ఠాకూర్లు, బ్రాహ్మణుల మధ్య రాజకీయంగా ఆధిపత్య పోరు ఉంది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఠాకూర్ సామాజికవర్గం నుంచి ఉండడంతో, బ్రాహ్మణ సామాజికవర్గానికి చెందిన మాతా ప్రసాద్ పాండేను సమాజ్‌వాదీ పార్టీ వ్యూహాత్మకంగా అసెంబ్లీ ప్రతిపక్ష నేతను చేసింది. యూపీలో దాదాపు 10 శాతం బ్రాహ్మణ ఓటర్లు ఉన్నారు. వారిలో వీలైనంత ఓటుబ్యాంకును తమవైపు తిప్పుకోవాలని ఎస్పీ చూస్తోంది. పీడీఏ ఫార్ములా గురించి మాట్లాడుతున్నప్పటికీ, తాము బ్రాహ్మణులకు వ్యతిరేకం కాదని, కీలక పదవులు ఇవ్వడంలో వెనుకాడమని సంకేతమిస్తూ మాతా ప్రసాద్ పాండేను ప్రతిపక్ష నేత పదవికి ఎంపిక చేసింది. దీని వెనుక అఖిలేష్ మరో వ్యూహం ఏంటంటే.. ఎస్పీ ఎమ్మెల్యేలు మనోజ్ పాండే, రాకేష్ పాండే, వినోద్ చతుర్వేది బీజేపీ వైపు మొగ్గు చూపడంతో ఎస్పీలో తమ ప్రాధాన్యత తగ్గుతోందన్న భావన బ్రాహ్మణ వర్గానికి అందింది. తాజాగా తీసుకున్న నిర్ణయంతో బ్రాహ్మణ సమాజానికి ఓ సందేశం ఇస్తూ తమవైపు ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా రెండు పక్షాలు తమ ఓటుబ్యాంకును కాపాడుకుంటూ ప్రత్యర్థి ఓటుబ్యాంకును చీల్చి తమవైపు ఆకట్టుకునే ప్రయత్నాల్లో మునిగితేలుతున్నాయి.

## ప్రభుత్వ డాక్టర్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి



**టీ మీడియా , జులై30, పెద్దపల్లి బ్యూరో:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మహేందర్ , మంగళవారం వారం సాయంత్రం విధులు ముగించుకొని తన సొంత గ్రామమైన పెద్దపెల్లి జిల్లా లోని నిట్టూరు గ్రామానికి వెళుతున్న క్రమంలో, మార్గమధ్యలో వెన్నంపల్లి బూరుగుపల్లి గ్రామాల మధ్య గుర్తుతెలియని వ్యక్తులు నంబర్ ప్లేట్ లేని కారు లొ వచ్చి డాక్టర్ పై దాడి చేయగా, సంఘటన స్థలంలోనే తల పగలి గాయాలు అవ్వడం తో కారులో ఉన్న మరో వ్యక్తి స్థానికులు కలిసి పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు,పెద్దపెల్లి నుండి కరీంనగర్ హాస్పిటల్ కి తరలించినట్లు సమాచారం. ఇంకా పూర్తి సంఘటన సంబంధించిన విషయాలు తెలియాల్సి ఉంది.

మొదటి పేజీ తరువాయి.....

# దేవభూమిలో... విషాదం

నిర్మించింది.. దీంతో ఇప్పుడిప్పుడే రెండో వైపు నుంచి కూడా సహాయ కార్యక్రమాలు జోరందుకున్నాయి.

### చురల్మల గ్రామం ధ్వంసం

కొండచరియల ఘటనలో చురల్మల గ్రామం కొంతభాగం డ్యామేజ్ అయింది. అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ తరహా విపత్తు ఎప్పుడూ చూడలేదని అంటున్నారు. కొండచరియలు విగిరిన ప్రాంతం ముండక్కైగా గుర్తించారు. ఈ ప్రాంతంలో తొలుత అర్ధరాత్రి ఒంటిగంటకు, మళ్లీ తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో రెండుసార్లు కొండచరియలు విరిగిపడ్డాయి. ఇక్కడ వందలాది వాహనాలు కొట్టుకుపోయాయి. చురల్మల పట్టణంలో కొంత భాగం తుడిచి పెట్టుకుపోయినట్లు సమాచారం. అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయి. వెల్లర్మల పాఠశాల పూర్తిగా నీట మునిగింది. మెప్పాడి ముండక్కైలో ప్రాంతంలో ఇప్పటి వరకు ఐదుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మెప్పాడి ముండక్కై ప్రాంతంలో ఇంత పెద్ద విపత్తును వయనాడ్ ఎన్నడూ చూడలేదని స్థానికులు తెలిపారు.

### అర్ధరాత్రి వేళ విలయం..

ముండక్కైలో అర్ధరాత్రి ఒంటిగంటకు, ఆ తర్వాత తెల్లవారుజామున 4 గంటలకు రెండుసార్లు కొండచరియలు విరిగిపడ్డట్లు స్థానికులు వెల్లడించారు. 500కు పైగా కుటుంబాలపై ఈ ప్రభావం ఉన్నట్లు తెలిపారు. చాలా మంది ఆచూకీ తెలియరావడం లేదని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. విపత్తుపై ఇంకా కచ్చితమైన అంచనాకు రాలేదని అధికారులు వెల్లడించారు. రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని రెవెన్యూ మంత్రి కె.రాజన్ చెప్పారు. సహాయక చర్యల కోసం హెలికాప్టర్‌ను వినియోగిస్తున్నారు. 16 మందికి మెప్పాడిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. వంతెన కూలిపోవటంతో అత్తమల, చురల్‌మలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ కొనసాగుతోంది.

### రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి

ఈ ప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్వయంగా రంగంలోకి దిగారు.. సహాయక చర్యలను సమన్వయం చేస్తున్నారు. కేరళ విపత్తు నిర్వహణ సంస్థ, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకున్నాయి. భారీ వర్షాల కారణంగానే కొండ చరియలు విరిగిపడినట్లు అధికారులు అంచనా వేస్తున్నాయి. ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. సహాయక చర్యల కోసం హెలికాప్టర్లను వినియోగిస్తున్నామని తెలిపారు. సంబంధిత ప్రభుత్వ సంస్థలు, ఇతరత్రా యంత్రాంగమంతా సహాయక చర్యల్లో నిమగ్నమైనట్లు వెల్లడించారు. ఇక ఆరోగ్య శాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించింది. అత్యవసర సహాయం కోసం 9656938689, 8086010833 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు ముఖ్యమంత్రి.

### ఐదు జిల్లాల్లో రెడ్ అలర్ట్

కేరళలోని ఐదు జిల్లాల్లో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. వీటిల్లో మల్లప్పురం, కోజీకోడ్, వయనాడ్, కసరగొడ్, కన్నూరు ఉన్నాయి. రానున్న 24 గంటల్లో ఇక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇక ఎర్నాకులం, ఇడుక్కి, త్రిశూర్, పాల్కడ్ జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది.

### రంగంలోకి సైన్యం స్పెషలిస్టు బృందాలు

వయనాడ్‌లో సహాయక చర్యలు చేపట్టేందుకు కన్నూర్‌లోని డిఫెన్స్ సెక్యూరిటీ కోర్ నుంచి రెండు వరద సహాయక కాలమ్స్‌ను వయనాడ్‌కు తరలించారు. బెంగళూరు నుంచి ఆర్మీ ఇంజినీర్ కోర్ బృందం బయల్దేరింది. అది త్వరలోనే వయనాడ్ చేరుకోనుంది. కొండచరియల తొలగింపు, తాత్కాలిక నిర్మాణాల్లో వీరికి నైపుణ్యం ఉంది. మరోవైపు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఆర్మీచీఫ్ ఉపేంద్ర ద్వివేదితో కేరళలోని పరిస్థితిపై చర్చించారు. ఇప్పటికే 122 ఇన్‌ఫాంట్రీ బెటాలియన్‌కు చెందిన రెండు కాలమ్స్ వెళ్లినట్లు ఆర్మీ చీఫ్ పేర్కొన్నారు. మొత్తం 225 మంది సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

### ఇది ఊహించని విపత్తులి-రాష్ట్రపతి

ఇది ఊహించని విపత్తుగా అభివర్ణించారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. వయనాడ్‌లో ప్రాణనష్టం సమాచారం తీవ్రంగా బాధించిందని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నా అని అన్నారు.. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిచారు.

### ప్రధాని విచారం

ఈ ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడటం విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ప్రార్థించారు. "సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్‌తో మాట్లాడాను. కేంద్రం నుంచి అందించగల అన్నిరకాల సహాయాలు చేస్తాము" అని పేర్కొన్నారు. ఈ ఘటనలో మృతి చెందినవారికి పీఎం ఎన్ఆర్ఎఫ్ కింద రూ.2 లక్షలు పరిహారం చెల్లిస్తారని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. క్షతగాత్రులకు రూ.50,000 ఇవ్వనున్నట్లు ఎక్స్‌లో పేర్కొంది.

### మనసును కలిచివేసింది..

మరోవైపు వయనాడ్ మాజీ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ఈ ఘటనపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. "కేరళలోని వయనాడ్‌లో మెప్పాడి వద్ద కొండచరియలు విరిగిపడటం తీవ్ర విచారకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. శిథిలాల కింద చిక్కుకొన్నవారిని త్వరలోనే సురక్షితంగా బయటకు తెస్తారని ఆశిస్తున్నా. కేరళ ముఖ్యమంత్రి, వయనాడ్ కలెక్టర్‌తో మాట్లాడాను. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని వారు చెప్పారు. ఏజెన్సీలతో సమన్వయం చేసుకొని కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలని కోరాను. ఏదైనా సాయం అవసరమైతే మాకు తెలియజేయాలని సూచించాను. కేంద్ర మంత్రులతో మాట్లాడి సాయం చేయాలని కోరాను. ఇక యూడీఎఫ్ కూటమి కార్యకర్తలు అధికార యంత్రాంగానికి చేదోడువాదోడుగా ఉండాలని అభ్యర్థిస్తున్నాను" అని ఆ సందేశంలో పేర్కొన్నారు.

### యుద్ధ ప్రాతిపాదిక న సహాయ చర్యలు,,,

శిథిలాల కింద ఉన్నవారిని రక్షించేందుకు ఆర్మీని కూడా రంగంలోకి దించినట్లు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెల్లడించారు. ఇప్పటికే ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు యుద్ధ ప్రాతిపదికన గాలింపు, సహాయక చర్యలు చేపట్టాయన్నారు.. ఇక రెండో బృందం కూడా బయల్దేరిందని అన్నారు.